


# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 1 డిసెంబర్ 2025 పేజీలు 8


## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు...

### - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్...



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించనున్న నేపథ్యంలో, ఏ చిన్న లోపం లేకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. మక్తల్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర వసతి గృహంలో వివిధ జిల్లాలో నుండి వచ్చిన పోలీసులకు, జిల్లా పోలీసులకు అదనపు ఎస్పీలు ...03, డీఎస్పీ...04, సిఐ లు...31, ఎస్ఐ లు...85, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్ లు...145, కానిస్టేబుల్స్, మహిళా పోలీసులు, హెూమ్ గార్డ్ ఆఫీసర్ లు 04 టిఎస్ఎస్పి ప్లాటున్స్ మొత్తం 800 మంది పోలీసు అధికారులు సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా బందోబస్తును 12 సెక్టార్లుగా విభజించి, ఆయా సెక్టార్లకు అదనపు ఎస్పీలు, డీఎస్పీలు ఇన్‌చార్జీలుగా నియమించామని, భద్రతపై నిశితంగా, సమన్వయంతో పని చేయాలని సీనియర్ అధికారులను బాధ్యతల్లో ఉంచినట్లు పేర్కొన్నారు. ప్రత్యేక భద్రతా బృందాలు %-% క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తాయని అన్నారు.ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని హెలిపాడ్ నుండి కాన్వాయ్ లో పబ్లిక్ మీటింగ్ కి వచ్చే వరకు బందోబస్తును రోడ్ ఓపెనింగ్ పార్టీలు, రోఫ్ పార్టీలు, పెట్రోలింగ్ టీములు, ట్రాఫిక్ డైవర్షన్, పికెటింగ్, రూఫ్ టఫ్ సెంట్రి లు, బాంబ్ స్క్వాడ్ %ఓ% డాగ్ స్క్వాడ్ టీములు, క్విక్ రెస్పాన్స్ టీములు, పార్కింగ్ బందోబస్తును ఏర్పాటు చేశామని ఎవరికి ఎక్కడ డ్యూటీ లు వేస్తే అక్కడ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులను గమనిస్తే వెంటనే పై అధికారులకు నివేదించాలని ఎస్పీ అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన అత్యంత ప్రాధాన్యత కలిగినది అని ప్రతి పోలీస్ అధికారి%-%సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలను పక్కాగా, అప్రమత్తంగా నిర్వర్తించాలి సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, భద్రతా లోపం లేకుండా, రూట్ మానిటరింగ్ అధికారులు చూసుకోవాలని, ట్రాఫిక్ నియంత్రణను సమర్ధవంతంగా నిర్వహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎండీ రియాజ్, రాజారత్నం, డీఎస్పీ ఎన్. లింగయ్య, మహేష్, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరిణి ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా పుష్కరిణి (కోనేరు) మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు.గత కొన్ని దశాబ్దాలుగా పాడుబడిన కోనేరును స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సొంత ఖర్చులతో కోనేరు పునర్ధరణ, సుందరీకరణ పనులను గత 50 రోజులుగా చేపట్టారు. కోనేరు సుందరీకరణ పనులు పూర్తి కావడం డిసెంబర్ 2 నుండి 9వ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు (జాతర) జరగనున్న సందర్భంగా వేదమంత్రోశ్చరణల మధ్య విశేష పూజలు పుష్కరిణీ ప్రారంభోత్సవ వేడుకలు ఆలయ వంశపార్యంపర్య ధర్మకర్త పి. ప్రాణేశాచారి, ఉడిపి పెజావర మఠం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ధర్మ ప్రచార విద్వాన్ కె. రాఘవేంద్ర ఆచార్య ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు మంత్రి వాకిటి శ్రీహరి, లలిత దంపతులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి. విశేష పూజల అనంతరం కోనేరుకు గంగ జలాలకు హారతి ఇచ్చి కోనేరును ప్రారంభించారు. అంతకుముందు వివిధ ప్రాంతాల నుండి కృష్ణ, గంగా, యమునా, కావేరి, గంగోత్రి, గోదావరి, సరస్వతి వంటి పుణ్య నదుల నుండి తీసుకువచ్చిన నది జలాలను కోనేటిలో వదిలి సంప్రోక్షణ గావించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య, మాజీ సర్పంచ్ మాన్వి రామారావు, మాజీ జడ్పిటిసి జి. లక్ష్మారెడ్డి, నాయకులు బి. గణేష్ కుమార్, కట్ట సురేష్ కుమార్, కావాలి తాయప్ప, మంజునాథ్ ఆలయ ఈవో కవిత తదితరులు పాల్గొన్నారు.





## రెండో దశ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి: గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో దశ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆదివారం హన్వాడ మండలం ఇబ్రహీంబాద్ క్లస్టర్ నందు ఇబ్రహీంబాద్, తిరుమలగిరి, నాయినోని పల్లి, పుల్పోని పల్లి సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు నామినేషన్ల స్వీకరణను కలెక్టర్ పరిశీలించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు పరిశీలించారు.అభ్యర్థులకు నామినేషన్ల దాఖలులో సందేహాలు నివృత్తి చేయాలని సూచించారు. హన్వాడ మండలంలో ఇబ్రహీంబాద్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించి, కేంద్రంలో రైతుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, తేమ శాతం రాగానే ఆలస్యం చేయకుండా కొనుగోళ్ళు ప్రారంభించాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు.కొనుగోలు కేంద్రంలోని రిజిస్టర్లను పరిశీలించి, వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీలో తప్పులు దొర్లకుండా చూడాలని సూచించారు. నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు చేయాలని సూచించారు. ధాన్యం కాంట వేసే పద్ధతిని పరిశీలించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,మండల అధికారులు ఉన్నారు.

## నామినేషన్ స్వీకరణ లో పొరపాట్లు జరగవద్దు

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**ఆత్మకూర్/ మేజర్ న్యూస్:** రెండో దశ గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లోకి ముగ్గురి కంటే ఎక్కువ అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఆదివారం ఉదయం రెండో దశ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా వనపర్తి, కొత్తకోట మదనాపూర్, ఆత్మకూర్, అమర్ చింత మండలాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అయింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆత్మకూర్ మండల పరిధిలోని పిన్నంచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, సజావుగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఓటర్ జాబితాను ప్రదర్శించాలని సూచించారు. అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఫారం 1 ప్రచురణ చేశారా లేదా అని కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతిరోజు నామినేషన్లను స్వీకరించిన అనంతరం సాయంత్రం టీ పోల్ యాప్ లో అప్డేట్ చేయాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఒక ప్రపోజర్, మరొకరు లేదా ఇద్దరు మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలోకి అనుమతించాలని సూచించారు. మండలాల తహసీల్దార్ షేక్ చాంద్ పాషా, ఎంపీడీవో శ్రీపాద, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సువర్ణదీవి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
1 డిసెంబర్ 2025

## నవీన్ కుమార్ మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని. సిపిఎం వినతి



**పాలమూరు సూర్య న్యూస్:** దేవర కద్ర హైదరాబాద్ మైనార్టీ గురుకుల హాస్టల్ విద్యార్థి నవీన్ కుమార్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ కురుమూర్తి అన్నారు. నవీన్ కుమార్ తల్లిదండ్రులు ఆదిలావణ్య, ఆది విష్ణువర్ధన్ లతో కలిసి ఆదివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డికి క్యాంపు కార్యాలయంలో కలసి వినతిపత్రం అందజేశారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం అమడ బాకులలోని దేవరకద్ర మైనార్టీ 1వ బాలుర గురుకుల కళాశాలలో నవంబర్ 9న అనుమానాస్పదంగా మృతి చెందాడని వివరించారు. 20 రోజులు గడిచిన బాలుడు మృతి విషయంలో వాస్తవాలు వెలుగులోకి రావడం లేదని, మృతుని కుటుంబ సభ్యులకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమగ్ర విచారణ జరిపించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, బాలుడి కుటుంబానికి నష్టపరిహారం కింద ఐదు లక్షలు ఆర్థిక సాయం అందించాలని, తండ్రికి కాంట్రాక్టు ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తానని,కొత్తకోట సిఐతో మాట్లాడి ఆర్థిక సాయం కోసం ఫారసు చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ కౌన్సిలర్ శ్యాంసుందర్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఫయాజు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం లో పాల్గొన్న నాయకులు



**అడ్డాకుల, సూర్య న్యూస్:** అడ్డాకుల మండల పరిధి లోని పెద్ద మునుగాల్ చెడ్ లో ఆదివారం పుష్పమ్మ, వెంకటరెడ్డి దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ.జి. మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అడ్డాకుల అడ్డాకుల, పెద్దమందడి మండల నాయకులు పాల్గొన్నారు.

## 2 న హ్యాండ్ బాల్ సెలక్షన్స్

**మహబూబ్ నగర్ క్రీడలు సూర్య న్యూస్ :** ఎస్ జి ఎఫ్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అండర్ 19 హ్యాండ్ బాల్ సెలక్షన్స్ బాలబాలికలకు డిసెంబర్ 2 న మహబూబ్నగర్ డి ఎస్ ఏ స్టేడియం గ్రౌండ్స్ లో నిర్వహిస్తామని జిల్లా ఈ జి ఎడ్ సెక్రటరీ డా ఆర్ శారదా భాయ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.క్రీడాకారులు టెన్త్ క్లాస్ ఒరిజినల్ మెమో బోనఫైడ్ ఆధార్ కార్డు జిరాక్స్ తో ఉదయం 9 గంటలకు ఫోన్ నెంబర్ 9948 7877 11 కి రిపోర్ట్ చేయాలన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్



**మల్దకల్ సూర్య న్యూస్:** నామినేషన్లు సజావుగా జరిగేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణను ఆయన పరిశీలించి మాట్లాడారు. నామినేషన్ స్వీకరణకు కేంద్రానికి అభ్యర్థితో పాటు మరో ఇద్దరిని మాత్రమే అనుమతించాలన్నారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులకు ఎలాంటి సందేహాలు ఉన్నా హెల్ప్ డెస్క్ ద్వారా నివృతి చేయాలని అధికారులకు సూచించారు. అధికారులు జాగ్రత్తగా విధులు నిర్వహించడంతోపాటు స్వీకరించిన నామినేషన్ పత్రాలను గ్రామాల వారీగా వేర్వేరుగా భద్రపరచాలని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా సర్పంచ్ స్థానాలకు 22, వార్డు మెంబర్ సభ్యుల 5 స్థానాలకు స్వీకరించినట్లు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి తెలిపారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలి

## - ఎన్నికల పరిశీలకులు కాత్యాయని దేవి



**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా,ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఆదివారం చిన్నచింతకుంట మండల పరిధిలోని లాలుకోట గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రమును పరిశీలించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ వద్దకు వెళ్లి అక్కడ నామినేషన్ పత్రాలు, నామిషన్లు వేసే సందర్భముగా అభ్యర్థులు పాటించవలసిన సూచనలు, ఇతర నియమ నిబంధనల కాఫీలు, నామినేషన్ పత్రంతోపాటు సమర్పించాల్సిన ధ్రువపత్రాల వివరాలు పరిశీలించడమే కాకుండా హెల్ప్ డెస్క్ లోని సిబ్బందితో మాట్లాడారు. అనంతరం నామినేషన్ల స్వీకరించే ఆర్ ఓ గదులను, మెటీరియల్ ను, ఇతర ఏర్పాట్లను పరిశీలించి నామినేషన్ల స్వీకరణ సందర్భంగా అనుసరిస్తున్న ప్రక్రియను అడిగి తెలుసుకుని ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నచింతకుంట మండలంలోని లాల్ కోట వడ్డేమాన్ అమ్మాపూర్ చిన్నచింతకుంట గ్రామాల క్లస్టర్ గ్రామపంచాయతీ సచివాలయాలలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలలో గ్రామ సర్పంచ్ అభ్యర్థుల కోసము 17 నామినేషన్లు వార్డు మెంబర్ అభ్యర్థి కోసం 15 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో లక్ష్మీనరసింహ తహసిల్దార్ కే ఎల్లన్న తెలిపారు.

## తుఫాను ప్రభావంతో పత్తి మొక్కజొన్న కొనుగోలు నిలుపుదల..

### - వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఎల్లస్వామి...

**సూర్య ఉండవెల్లి న్యూస్ :** తుఫాన్ ప్రభావంతో కొనసాగుతున్న పత్తి మొక్కజొన్న కొనుగోలు వర్షం వస్తే నిలుపుదల చేస్తున్నట్లు అలంపూర్ చౌరస్తా వ్యవసాయం మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఎల్లస్వామి ఒక ప్రకటన తెలిపారు. రైతులు ఇబ్బందులు ఎదురకుండా ముందు జాగ్రత్తతో అప్రమత్తంగా వ్యవహరించాల నీ వారు కోరారు. మొక్కజొన్నలు కూడా మార్కెట్ యార్డ్ తీసుకురావద్దని వర్షం వల్ల తడిస్తే సమస్య వస్తుందని రైతులు గమనించి వాతావరణం పరిస్థితుల ప్రభావం బట్టి నడుచుకోవాలని వారు తెలిపారు. జోగులమ్మ గద్వాల జిల్లాలోని బాలాజీ కాటన్ మిల్లు సిద్ధి వినాయక కాటన్ మిల్లు లో పత్తి కొనుగోలు జరుగుతున్నట్లు. తుఫాను ప్రభావం ఉన్నందువలన రైతులు పత్తి కొనుగోలు విషయంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని వాడుకోరారు. వర్షం రాకపోతే కొనుగోలు నిరంతరం కొనసాగుతాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అధికారులు అప్రమత్తంగా ఉంటారని రైతులు కూడా జాగ్రత్తతో తమ పండించిన పంటను కాపాడుకొని సమయాను అనుకూలంగా కొనుగోలు చేసుకునేందుకు రైతులు మార్కెట్ యార్డ్ కి తీసుకొని రావాలని వారు పేర్కొన్నారు.

## కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ లకు ఓటు అడిగే హక్కే లేదు

### - బిజెపి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ రామచంద్రారెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని మద్దెల బండ గ్రామంలో ఆదివారం స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల లో భాగంగ మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఆదేశాల మేరకు బిజెపి బలపరిచిన అభ్యర్థి రాంబాబు నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బిజెపి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ ఎస్ రామచంద్ర రెడ్డి, మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: మల్దకల్ మండల కేంద్రంలోని 25 గ్రామ పంచాయతీలలో అత్యధికంగా బిజెపి పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలుస్తారని అన్నారు. గ్రామల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వా నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయి ఇచ్చింది లేదని అన్నారు. గత ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు అడిగే హక్కు లేదని గతంలో గ్రామ పంచాయతీ లకు ఒక్క పైసా నిధులు ఇవ్వలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు ఇవ్వక సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, వీధి లైట్లు, వైకుంఠధామాలు ,రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, మరుగుదొడ్లు ఇలా అన్ని కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి దామ నాగరాజు, నాయకులు దర్శల్లి, ఈరన్న గౌడు, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయండి...

### - బికేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి



**మక్తల్ సూర్య న్యూస్ :** నేడు సీఎం రేవంత్ రెడ్డి మక్తల్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని అనంతరం జరిగే బహిరంగ సభకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని బికేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం మక్తల్ పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మంత్రి వాకిటి శ్రీహరి కృషితో మక్తల్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా డిసెంబర్ 1న పలు అభివృద్ధి పనులు చేపట్టబోతున్నారని తెలిపారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, మక్తల్ నుంచి జిల్లా కేంద్రం నారాయణపేటకు నాలుగు లైన్ల రోడ్డు ఆత్మకూరు దగ్గర బ్రిడ్జి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం పాల్గొంటారని తెలిపారు. అనంతరం మక్తల్ పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట సురేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవికుమార్ యాదవ్, కోళ్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రవికుమార్, మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కాకర్జాల సర్పంచ్ ఏకగ్రీవ తీర్మానం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని కాకర్జాల గ్రామ సర్పంచ్ పదవి కోసం గ్రామ మాజీ సర్పంచ్ మాడభూషి రాజు ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఆయనతోపాటు గ్రామానికి చెందిన ఆరు వార్డులకు కూడా ఒక్కొక్కరే నామినేషన్లు దాఖలు చేయడంతో వారి ఎన్నిక కూడా ఏకగ్రీవంగా జరిగింది.గతంలో రాజు 1981నుండి1986వరకు ఉమ్మడి దేపల్లి గ్రామ సర్పంచ్ గా కొనసాగారు.ఆ తర్వాత సుదీర్ఘకాలం పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా,పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శిగా కూడా కొనసాగారు.

## బ్రహ్మోత్సవాలలో వాహన సేవలు జాతరకు తరలి వచ్చిన దుకాణాలు

**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో డిసెంబర్ 1 సోమవారం ఉదయం 6 గంటలకు పంచామృతాభిషేకం 11 గంటలకు బలిహరణం చంద్రప్రభ వాహనంపై స్వామివారి ఊరేగింపు రాత్రి 8 గంటలకు బలిహరణం మయూర వాహన సేవ అనంతరం హనుమత్ వాహనం చే బోడి ప్రభ నిర్వహించబడును. ఈ సందర్భంగా శ్రీ ఆర్యవైశ్య సంఘం మల్దకల్ ఆధ్వర్యంలో గోదావిష్ణు పరివార్



కర్నూల్ గోకులం వారిచే విష్ణు సహస్రనామ పారాయణం విశ్వహిందూ పరిషత్ జగదీశ్వర్ రెడ్డి ప్రవచనం ఉంటాయి. అలాగే శ్రీ గిరిశాచల యోగేశ్వర ట్రస్ట్ జోగులాంబ గద్వాల జిల్లా ఆధ్వర్యంలో లలిత సంగీత కళా కార్యక్రమం జరుగుతాయని దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. శ్రీ తిమ్మప్ప స్వామి జాతర సందర్భంగా వివిధ రకాల దుకాణాలు వెలిశాయి. ఇప్పటికే దేవాలయ పరిసరాలు నిండిపోయాయి. ఐజ గద్వాల రోడ్డు ముఖ ద్వారం నుండి దేవాలయం వరకు రంగురంగుల విద్యుత్ దీపాలతో భక్తి మార్గం శోభాయమానంగా మారింది.

## పోయిన బంగారు నగలు అప్పగించిన పోలీసులు

**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** 29 వతేది శనివారం పోగొట్టుకున్న బంగారు నగలను స్వాధీనం చేసుకుని బాధితులకు నారాయణపేట పోలీసులు అప్పజెప్పారు.నారాయణపేట పాత బస్టాండ్ వద్ద కర్ణాటకకు కుంటిమారి కి చెందిన లలితా అనే మహిళకు చెందిన మూడు



మాసాల బంగారు నగలు పోగొట్టుకున్న విషయం పోలీ సులకు తెలియజేయడంతో నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కానిస్టేబుల్స్ గోపాల్, రవి లు సీసీ కెమెరాల దృశ్యాలను జాగ్రత్తగా పరిశీలించిన సీసీ కెమెరాలు ఆధారంగా ఓల్డ్ బస్టాండ్ మీనార్ టీ స్టాల్ దగ్గర అట్టి నగలు పడిపోయిన విషయాన్ని గుర్తించారు. టీ తాగడానికి వచ్చిన వలస కూలీలు నగల ను తీసుకువెళ్ళుట గమనించి అట్టి నగలను గుర్తించి బంగారు నగలను స్వాధీనం చేసుకుని ఆదివారం ఉదయం బాధితురాలికి అప్పగించారు.ఈ సందర్భంగా బాధితురాలు నగలు అప్పగించిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరు కానిస్టేబుళ్లను ఎస్సై వెంకటేశ్వర్లు అభినందిం చారు. ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా పనిచేస్తుందని ఎస్సై తెలిపారు.

## పంచాయతీ నామినేషన్ల వద్ద బందోబస్తును పరిశీలించిన ఎస్సైలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట టౌన్, రూర ల్, దామరగిద్ద లో జరుగను న్న గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను దృష్టిలో ఉంచుకుని, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాముడు, రాజు లు ఆదివారం నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. ఈ



సందర్భంగా అధికారులు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, నామినేషన్ దాఖలు కోసం వచ్చే అభ్యర్థు లు మరియు ప్రజలకు అందు బాటులో ఉంచాల్సిన అవస రమైన ప్రాథమిక సౌకర్యాల ను పూర్తిగా పరిశీలించారు. తదుపరి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలిం చి. పోలింగ్ రోజు ఎటువంటి అంతరాయాలు లేకుండా, శాంతి భద్రతల మధ్య ఎన్నిక లు జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూసమస్యాత్మక కేంద్రాల్లో అదనపు బందోబ స్తు, ప్రాథమిక సౌకర్యాలు అయిన త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు మొత్తంగా ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియు తంగా సాగేందుకు పోలీసులు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నామినే షన్ కేంద్రాల వద్ద పోలీసులకు క్లియర్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి, ఎలాంటి అనవసర గుంపు లు, ఉద్రిక్తతలు చోటుచేసు కోకుండా పహారా బలోపేతం చేశామని తెలిపారు.

## ఉడిపి మఠాధిపతులైన శ్రీ శ్రీ శ్రీ విశ్వంభరతీర్థ స్వాముల ఆశీర్వాదాలు తీసుకున్న కురుమన్న కుటుంబ సభ్యులు

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** గత రెండు రోజులుగా నారాయణపేటలోని పళ్ళ అనంతశయన మందిరంలో జరుగుతున్న ఒక ధార్మిక కార్యక్రమానికి విచ్చేసిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఉడిపి శ్రీకృష్ణవటం మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విశ్వంభర తీర్థ స్వాములవారు ఆదివారం స్థానిక ఆర్ఎస్ఎస్ జ్యేష్ఠ కార్యకర్త కురుమాన్న ఆర్ఎస్ఎస్ గృహానికి విచ్చేసి వారి



కుటుంబ సభ్యులను భక్తులను ఆశీర్వదించరు ఈ సందర్భంగా వారిని సగర్వంతో పుష్పమాలలు శాలువాలతో సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పళ్ళ అనంతశయన మందిర ట్రస్ట్ సభ్యులు శ్రీపాద, కురుమన్న ఉడిపి స్వాముల దగ్గర లోకాయపల్లి సంస్థానం గురించి ఆ సంస్థానంలో నేల లోని నారాయణపేట ద్వారా కోటకొండ కోయిలకొండ హైదరాబాద్ మీదుగా ఔరంగాబాద్ కు పోయిన చత్రపతి శివాజీ మహారాజు చరిత్రను నెమరువేసుకొని వారి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం గురించి చర్చించినారు. ఈ సందర్భంగా ఆశీర్వాదం తీసుకున్న వారిలో కురుమన్న గారి కుటుంబ సభ్యులైన పార్వతమ్మ, విజయలక్ష్మి రఘువీర్ యాదవ్, పుష్పలత రణధీర్ యాదవ్ దంపతులు, అక్షయ్ కుమార్ యాదవ్ శ్రీమతి దివ్య అభిషేక్, మరియు భగవద్భక్తులు పల్లా రఘు, పరమేష్, శివ, ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ చంద్రకాంత్ యాదవ్ దంపతులు, బీజేవైఎం నాయకుడు కమలాపురి శ్రీనివాస్ అంబా భవాని మందిర్ పూజారి మనీ, శివ మరియు రిటైర్డ్ హిందీ లెక్చరర్ శ్రీమతి విజయలక్ష్మి ఓం ప్రకాష్ సరోదే దంపతులు ఉన్నారు.

## బిఆర్ఎస్ ఏకగ్రీవ సర్పంచ్ ను సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**సూర్య, వనపర్తి ప్రతినిధి :** గోపాల్ పేట మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామ%శీ%లో బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన బంగారయ్య,వార్డు సభ్యులు గుంటిలక్ష్మయ్య,గుంటి అయోధ్యరాములు,వెంకటయ్యలను మాజీ మంత్రి. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన వ్యవసాయ క్షేత్ర%శీ%లో సన్మానించారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఐకమత్యంతో సర్పంచ్ గా ఎన్నికై పార్టీ ప్రతిష్ఠ పెంచారని,రాబోవు కాలములో గ్రామ అభివృద్ధికి తాను తోడ్పడుతానని హామీ ఇచ్చారు.నూతనంగా ఎన్నికైన సర్పంచు,వార్డు సభ్యులను ఘనంగా



సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమములో రైతు సమితి అధ్యక్షులు తిరుపతయ్య, మాజీ వైస్ చైర్మన్.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## జమాఅతే ఇస్లామీ ఊట్కూర్ హమ్‌సయ్యా ప్రచారం దిగ్విజయం

**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో పొరుగు సంబంధాల ప్రాముఖ్యతను, ఇస్లాం మతంలో పొరుగువారికి (హమ్‌సయ్యా) కల్పించిన హక్కులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లిన జమాఅతే ఇస్లామీ హింద్ ఊట్కూర్ శాఖ చేపట్టిన హమ్‌సయ్యా %-% ఆదర్శ పొరుగు, ఆదర్శ సమాజం ప్రచారం విజయవంతంగా ముగిసింది. నవంబర్ 21న ప్రారంభమైన ఈ ప్రత్యేక కార్యక్రమం, నవంబర్ 30



ఆదివారం రోజున ఊట్కూర్ మండల కేంద్రంలో జరిగిన ర్యాలీతో పరిసమాప్తమైంది. ?పది రోజుల పాటు సాగిన ఈ ప్రచారంలో భాగంగా, ఇస్లాం మతంలో పొరుగువారి పట్ల చూపవలసిన ఆదరణ, వారి హక్కులు, సామాజిక బాధ్యత గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఇస్లాం యొక్క మానవతా సందేశాన్ని పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన కార్నర్ సమావేశాలు మరియు ప్రత్యేక సభల ద్వారా ప్రజల్లోకి చురుకుగా తీసుకెళ్లారు. ?ఈ సందర్భంగా, ప్రవక్త హజ్రత్ మొహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) చెప్పిన ముఖ్యమైన సందేశాన్ని ప్రజల ముందు ఉంచారు తన చెడు నుండి తన పొరుగువాడు సురక్షితంగా లేకపోతే, అతడు నిజమైన ముస్లిం కానేరడు. ?పొరుగువారితో మంచిగా మెలగడం, ఇరుగుపొరుగున శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడం ద్వారానే ఆదర్శ సమాజాన్ని నిర్మించవచ్చునేది ఈ ప్రచారం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ?ముగింపు కార్యక్రమంలో నిర్వహించిన ర్యాలీలో జమాఅతే ఇస్లామీ హింద్, ఊట్కూర్ అధ్యక్షుడు ముహమ్మద్ జావేద్, మరియు సభ్యులు మెహబూబ్ పాషా, ఇంతియాజ్ నగ్రి, ఇఫ్తికార్, ఫరూఖ్, జావేద్ అబ్దుల్లా తో పాటు, ఎస్ఐఓ (స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్) విద్యార్థులు మరియు పలువురు స్థానిక ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రచారం ఊట్కూర్ ప్రాంతంలో సామాజిక స్ఫూర్తిని, పరస్పర సహకారాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని నిర్వాహకులు తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించాలి. అథ్లెటిక్స్ సెక్రెటరీ రమణ




**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన అథ్లెట్లు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపి పథకాలు సాధించాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రమణ అన్నారు. నారాయణపేట మినీ స్టేడి యంలో ఆదివారం అథ్లెటిక్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీలను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధా న కార్యదర్శి రమణ జెండా ఊపి పరుగును ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపా రు. జిల్లాలోని క్రీడాకా రులు సుమారు 150 మంది బాలు రు బాలికలు 2కి. మీ , 4కి. మీ, 6కి. మీ, 8కి. మీ, 10కి. మీ విభాగాల్లో ఎంతో ఉత్సా హంగా పాల్గొన్నారు. గెలుపొం దిన క్రీడాకారులకు బంగారు, వెండి, కాంస్య పతకాలతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. జనవరి 4 న రంగారెడ్డి జిల్లాలో జరగ బోయే 11 వ రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్ లో పాల్గొంటారు. ఈ కార్యక్ర మంలో వనవాసి కళ్యాణ్ పరిషత్ ప్రెసిడెంట్ సూర్య నాయక్, ఖేలో ఇండియా అథ్లెటిక్స్ కోచ్ హారిక , పీడీ బీరప్ప, విజయ్, స్వప్న, మహేష్, క్రికెట్ కోచ్ అజయ్ , జనార్ధన్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి. అదనపు కలెక్టర్ సంచిత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** గ్రామ పంచాయతీలలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులకు సూచించారు.రెండో విడత పంచాయితీ నామినేషన్లు ప్రారంభం అయిన నారాయణపేట మండలం జాజాపూర్,అప్పక్ పల్లి,చిన్న జట్రం క్లస్టర్ సెంటర్లను ఆదివారం ఆయన సందర్శించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

## కాంగ్రెస్ కార్యకర్తల మృతికి కుంభం సంతాపం



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట పట్టణం సుభాష్ రోడ్ లో మాజీ మార్కెట్ చైర్మన్ సరాఫ్ నాగరాజ్ సోదరుడు కొనంగేరి సరాఫ్ నంద కిషోర్ ,డ్రైవర్ అజ్జు భౌతిక కాయాలకు ఆదివారం పూల మాల వేసి డిసిసి మాజీ అధ్యక్షుడు కుంభం శివకు మార్ రెడ్డి సంతాపం ప్రకటించా రు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతు డిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. అలాగే కుర్వగేరి లో డ్రైవర్ అజ్జు పార్థివదేహాన్ని సంద ర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతితెలిపారు. వీటితోపాటు మార్కెట్ కమిటీ వైస్ వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు ,న్యాయవాది సతీష్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్ మారుతి, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
1 డిసెంబర్2025

## భగవద్గీత శ్లోకాలతో జ్ఞాపక శక్తి పెరుగుతుంది
## - డాక్టర్ ప్రొద్దుటూరు ఎల్లారెడ్డి



**పాలమూరు సూర్య న్యూస్:** భగవద్గీత శ్లోకాలను పఠించడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని ప్రముఖ కవి డాక్టర్ ప్రొద్దుటూరి ఎల్లారెడ్డి అభిప్రాయపడ్డారు. ఆదివారం మహబూబ్ నగరం పట్టణంలోని శిశు వికాస్ గ్రామర్ స్కూల్లో తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ, పాలమూరు ప్రమీల శక్తిపీఠం హైదరాబాదు సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గీత జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీల్లో పాల్గొన్న 150 మంది విద్యార్థులను ఆయన ముఖ్యఅతిథి గా పాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవద్గీత చదవడం వల్ల విజ్ఞానం పెరుగుతుందని, చదువులోనూ రాణించగలుగుతారని, చక్కని క్రమశిక్షణ అలబడుతుందని భగవద్గీత విశిష్టతను వివరించారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యను పరిష్కరించుకోగలగడానికి ఉపయోగపడుతుందన్నారు. సూర్యనారాయణ గారు మాట్లాడుతూ భగవద్గీతను పాటించడం ద్వారా విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు పెరుగుతాయని, ఆధ్యాత్మికత అలవర్చుకుంటారని తెలిపారు. శిశు వికాస్ పాఠశాల కరస్పాండెంట్ మల్లేశ్ మాట్లాడుతూ విద్యార్థుల మానసిక వికాసం పెరగడానికి ఉపయోగపడే భగవద్గీత పఠనం కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని, తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక, ప్రమీల శక్తిపీఠం సంస్థల నిర్వాహకులను కొనియాడారు. అనంతరం ఆయా సంస్థల అధ్యక్ష కార్యదర్శులు రావూరి వనజ, జి.శాంతా రెడ్డి భగవద్గీత పఠనం విజేతలకు ప్రథమ (ఒక వెయ్యి రూపాయలు), ద్వితీయ (500 రూపాయలు), తృతీయ( 300 రూపాయలు) బహుమతిగా ఇవ్వడంతో పాటు, పాల్గొన్న ప్రతి విద్యార్థికి మోడల్ భగవద్గీత, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా గడ్డం వనజ, పులి జమున, శ్రీలత డా.కె. బాలస్వామి, ప్రాణేశ్ వ్యవహరించారు.పాఠశాల యాజమాన్యం సుబ్బయ్య, శ్రీదేవి, శ్రీవాణి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యేలు



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** అడ్డాకుల మండలం పెద్ద మునగాల చెడు గ్రామానికి చెందిన పుష్యమ్మ-వెంకట్ రెడ్డిల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు.తూడి మేఘారెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు. మధుసూదన్ రెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు సత్యనారాయణ స్వామి వ్రత తీర్థ ప్రసాదాలను స్వీకరించి దంపతులకు నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి మనిషి జీవితంలో సొంత ఇంటి నిర్మాణం ఓ కలగా ఉంటుందని వారికి నచ్చినట్లుగా ఇంటి నిర్మాణం చేసుకోవడం అభినందించదగ్గ విషయమని నూతన ఇంటిని నిర్మించుకొని గృహప్రవేశం చేసిన దంపతులకు ఎమ్మెల్యేలు అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో పెద్దమందడి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్యరెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, వెల్టూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## విశ్వ భారతి విద్యార్థుల ప్రతిభ



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో విశ్వభారతి హై స్కూల్ విద్యార్థులు నవంబర్ 28 ,29 ,30,తేదీలలో జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్రస్థాయికి ప్రదర్శనకు వైష్ణవి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ బాలరాజు ,హెడ్మాస్టర్ చంద్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని అభినందించినట్లు వారూ తెలిపారు. విద్యార్థులు రూపొందించిన సైలెన్ అలర్ట్ సిస్టం అనే అంశాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు. ఎంపికైన విద్యార్థికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# శ్రీ పడమటి ఆంజనేయస్వామి చరిత్ర పుస్తకావిష్కరణ...

### - పాల్గొన్న మంత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రముఖులు...





**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయ చరిత్ర పుస్తకావిష్కరణ వేడుకలు ఆదివారం స్వామివారి దేవాలయంలో వైభవంగా నిర్వహించారు.స్వామివారి చరిత్ర సంగ్రహ కర్త తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉడిపి పెజావర మఠం ధర్మ ప్రచారక్ విధ్వాన్ రాఘవేంద్ర ఆచార్యతో కలిసి రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆలయ చరిత్రను సంక్షిప్తంగా పుస్తక సంగ్రహకర్త విద్వాన్ రాఘవేంద్ర ఆచార్య వివరించారు.భక్తులందరికీ స్వామివారి చరిత్ర అందించాలనే సంకల్పంతో పుస్తకాన్ని రూపొందించడం జరిగిందన్నారు.స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు కొండయ్య, బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహా గౌడ్, మాజీ సర్పంచ్ మాన్వి రామారావు, ఆలయ ధర్మకర్త పి.ప్రాణేషాచారి, ఈవో కవితతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.అంతకుముందు పడమటి అంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సర్పంచ్ ఏకగ్రీవం చేస్తే 5 లక్షలు: బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి



**ఆత్మకూర్ /మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సమీక్షా సమావేశం లో ఆత్మకూర్ మండల ఇంచార్జ్ గా ఆత్మకూర్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ గారిని నియమించటం జరిగింది. అనంతరం లక్ష్మికాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆత్మకూరు మండల పరిధిలోని గ్రామ ఓటర్లకు సూచన ఆత్మకూరు మండలంలోని 13 గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మా భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని సర్పంచ్ గా ఊరి ప్రజల సమక్షంలో ఏక గ్రీవంగా ఎన్నుకుంటే ఆ గ్రామ పంచాయతి కి ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు నా వంతు సహాయంగా 5,00,000/- రూపాయలను (ఐదు లక్షల రూపాయలు) గ్రామాభి వృద్ధికి విరాళంగా ఇస్తానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి గారు తెలిజేశారు. ఈ కార్యక్రమం లో అశ్విన్ కుమార్ , ఆత్మకూర్ మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ , పట్టణ అధ్యక్షులు మండ్ల సురేష్ , రాజేంద్రి, బిజేవైఎం నాయకులు మనోహార్ గౌడ్, జిల్లా నాయకులు ఆంజనేయులు ముద్దిరాజ్, %ని% ఆనంద్, తమ్మలి విజయ్ నాయకులుకుమార్ గారు, ఎల్లన్న, మాసన్న, సమ్మద్, బాలకృష్ణ, లక్ష్మికాంత్, మాల శ్యామ్, నవీన్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన సందర్భంగా హెలిప్యాడ్, శంకుస్థాపన స్థలాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ: సునిత రెడ్డి ఐపీఎస్



**ఆత్మకూర్ / మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి డిసెంబర్ నెల 1న వనపర్తి జిల్లా ఆత్మకూరు పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ, సునిత రెడ్డి ఐపీఎస్., పోలీసు అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని జాతర మైదానం ఆవరణంలో హెలిప్యాడ్ మరియు పీజేపీ క్యాంప్ దగ్గర 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మరియు కృష్ణ నదిపై బ్రిడ్జి మరియు ఇండోర్ స్టేడియం వివిధ కార్యాలయాలను డిసెంబర్ నెల 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు మరియు పలుకార్యక్రమాలాకు వస్తున్న దృష్ట్యా ఆత్మకూరు పట్టణంలో హెలిప్యాడ్, పార్కింగ్, బారికేడింగ్, ఏర్పాట్లను ఆదివారం రోజు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపిఎస్. జిల్లా పోలీసు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సిఎం,పర్యటన సజావుగా జరిగేలా శాఖ పరంగా పటిష్ట భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని సూచించారు. విఐపి, ప్రజా ప్రతినిధులకు వేరు వేరుగా పార్కింగ్ కు అనువైన స్థలాన్ని గుర్తించాలని తెలిపారు. వాహనాల మూవ్మెంట్ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అవసరమైన చోట బ్యారికేడ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమం సజావుగా జరిగేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు పోలీసుశాఖకు సహకరించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఇలా అటవీ శాఖ అధికారి, అరవింద్, ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, డిసిఆర్బి డిఎస్పీ,బాలాజీ నాయక్, ఆత్మకూరు సీఐ, శివకుమార్, వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్,ఆత్మకూరు ఎస్సై, జయన్న, పోలీసు సిబ్బంది, ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతాం



**చారకొండ, సూర్య న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతామని వెల్దండ పిఎసిఎస్ చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు, తాజా మాజీ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి జూపల్లి భాస్కర్ రావు, గుండె విజేందర్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. త్వరలో జరగనున్న సర్పంచుల ఎన్నికల్లో మండలంలోని 17 గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాయ మాటలను ప్రతి ఇంటికి తీసుకెళ్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని వారికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ గజ్జ యాదయ్య గౌడ్, మాజీ సర్పంచులు యాతం శ్రీనివాసులు, సాయికుమార్, నరేందర్ రెడ్డి, శ్రీను, రాంకొండ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవారి శ్రీను గౌడ్, మాజీ ఎంపీటీసీలు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సలీం, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుండె యాదగిరి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి, సవారి జంగయ్య గౌడ్, కమలాకర్ రావు, కలగోని నారయ్య గౌడ్, గుండె కొండలయ్య గౌడ్, ఆరేళ్ల పర్వతాలు గౌడ్, పల్చ వెంకటయ్య గౌడ్, చింతపల్లి శంకరయ్య గౌడ్, సుధాకర్ రెడ్డి, రమేష్, తన్నీరు రామకృష్ణ, శ్రీశైలం, తిరుపతయ్య, జగపతి, బొజ్జయ్య, పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి రద్దు

## - గ్రామ పంచాయతీ ఎన్నికల ముగిసే వరకు ప్రజావాణి ఉండదు - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** మహబూబ్ నగర్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని వెల్లడించారు.

# ప్రజావాణి రద్దు

**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు–2025 దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన చిట్టెమ్మ



మల్దకల్ సూర్య న్యూస్: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ అయినా మల్దకల్ గ్రామపంచాయతీ గాను మొదటి నామినేషన్ ఉప్పరి చిట్టెమ్మ ఉప్పరి గోపాల్ ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో తనను భాగస్వామ్యం చేయాలని గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భారీ జన సందేహం మధ్య నామినేషన్ దాఖలు చేయడం సంతోషంగా ఉందని వారు తెలిపారు.

## గ్రామా అభివృద్ధికి కోసం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన కృష్ణారెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని డి. అమరవాయి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కృష్ణారెడ్డి నామినేషన్ దాఖలు చేసినారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ: గ్రామా అభివృద్ధి కోసం ప్రభుత్వా నిధులతోనే అభివృద్ధి చేస్తానన్నారు.గ్రామా అభివృద్ధిని కోసం అహర్నిశలు కష్టపడతానని తెలిపారు. ప్రజలు మోసపోకుండా నిజమైన అభివృద్ధి కావాలంటే నాకు అవకాశం ఇవ్వాలి. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో నన్ను గెలిపించండి అని విజ్ఞప్తి చేశారు. వీరి వెంట ధోని ఆంజనేయులు, బికే లక్ష్మన్న, తిమ్మప్ప, పాల్గొన్నారు.

# ప్రధాని మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట లో ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలతో ముఖాముఖిగా నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నారాయణపేట లో రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగు రావు నామాజీ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజి పట్టణ కోశాధికారి హన్మంతురావుచామకూర,రవికుమార్ ,కుమార స్వామి, తదితర నాయకులు టివిలో వీక్షించారు.ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతు ప్రజలతో మమేకమై ప్రతి నెలకొక సారి ప్రజలతో నేరుగా మాట్లాడి ప్రజల సమస్యలు సూచనలు స్వీకరించే ఏకైక ప్రధాని నరేంద్రమోడీ ఒక్కరే అని అన్నారు.ఇలాంటి ప్రధాని ఉండడం గర్వకారణమని అన్నారు.

# ప్రజాస్వామ్య మనుగడకు మీడియా పాత్ర కీలకం.

## - జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానకర్తలుగా ఉండే జర్నలిస్టులు సమాజ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారని, ప్రజాస్వామ్య మనుగడకు మీడియా పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. గద్వాలలోని వజ్రా అభినందన్ బ్యాంకిట్ హాల్లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయుడబ్ల్యూజే) జిల్లా నాలుగవ మహాసభలకు ఎస్పీ శ్రీనివాస్ రావు తో కలిసి కలెక్టర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా విశ్వసనీయ వార్తలతో ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలని ఆకాంక్షించారు. జర్నలిస్టులు ప్రజలకు ఉపయోగపడే వార్తలు రాయడం వలన ప్రభుత్వ యంత్రాంగం కూడా వాటిపై స్పందించి తగు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఏదైనా ఒక విషయాన్ని వక్రీకరించి రాస్తే ప్రజల నమ్మకాన్ని కోల్పోవాల్సి వస్తుందని, నిజాలను రాసినప్పుడే మీడియాకు గౌరవం ఉంటుందన్నారు. తాను యుపిఎస్సి పరీక్షలకు సాధన చేసేటప్పుడు ప్రతిరోజు ఉదయాన్నే న్యూస్ పేపర్స్ చదవడం వలన తన వ్యక్తిత్వాన్ని, ఆలోచన విధానాన్ని మెరుగుపరచుకోవడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ప్రతినిత్యం పత్రికల్లో వచ్చే ముఖ్యమైన అంశాలను నోట్ చేసుకోవడం వలన పోటీ పరీక్షల్లో అడిగే కరెంట్ అఫైర్స్ లో ఎక్కువ మార్కులు తెచ్చుకోవచ్చని పేర్కొన్నారు. టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వివిధ సందర్భాల్లో సెమినార్లు, శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమని, ఫలితంగా జర్నలిస్టులు తమ వృత్తిలో మరింత ప్రతిభ చాటుతారు అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని, ఆమోదయోగ్యమైన ఇతర డిమాండ్లను పరిష్కరించేందుకు నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తామన్నారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన పరిష్కరిస్తామని, వారి విలువైన సేవలు భవిష్యత్తులోనూ ప్రజలకు అందేలా కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా జర్నలిజం ఎంతో పవిత్రమైనదని, ఒకప్పుడు జర్నలిస్టులకు ఎంతో విలువ ఉండేదని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. స్వాతంత్ర్యద్యమంలో ఎన్నో పత్రికలు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు, స్వాతంత్ర్య స్ఫూర్తిని కలిగించడానికి ప్రధాన పాత్ర పోషించాయని కొనియాడారు. ప్రస్తుతం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా ద్వారా ప్రతి పౌరుడు వివిధ అంశాలపై తమ అభిప్రాయాలను తెలియజేయగలుగుతున్నారన్నారు. మీడియాలో ఏదైనా వార్త వస్తే ప్రజల మనోభావాలపై ఎలాంటి ప్రభావం చూపుతోందో అనే విషయాన్ని ఆలోచించి జర్నలిస్టులు తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగిన వెంటనే పూర్వపరాలు పూర్తిగా తెలుసుకోకుండా తమ మీడియా సంస్థకే క్రెడిట్ రావాలని తప్పుడు వార్తలను వేగంగా వ్యాపింప చేస్తే ప్రజల్లో విశ్వాసం కోల్పోవాల్సి వస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని, వ్యక్తిత్వ వికాసానికి, సమాజ ప్రగతికి నైతిక విలువలు దోహదపడతాయని మీడియాకు అవి అత్యంత ఆవశ్యకమన్నారు. ఏదైనా సంఘటనకు సంబంధించి ఆధారాలు లేకుండా పుకార్లను వ్యాపింప చేయడం వలన ప్రజలపై అది తీవ్రమైన ప్రభావాన్ని చూపి దుష్పరిణామాలు చోటు చేసుకునే ప్రమాదం ఉందన్నారు. జర్నలిస్టులు ఎవరికి భయపడకుండా, ఒత్తిళ్లకు లొంగకుండా ప్రజల సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను రాయడం వలన ప్రభుత్వ పరిపాలన వ్యవస్థకు మేలు చేసిన వారవుతారన్నారు. దాంతో అధికార యంత్రాంగం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఆస్కారమేర్పడుతుందన్నారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకునే బాధ్యత తమపై ఉందని, వారి హక్కులను కాపాడేందుకు ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం సమాజానికి మేలు చేస్తుందని, ఫలితంగా ప్రజల్లో విలేకరులకు గౌరవం పెరుగుతుందన్నారు. సోషల్ మీడియా విస్తృతమైనప్పటికీ నిజాలను రాసే వారికే విలువ ఉంటుందని పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు ఎంతో చైతన్యవంతులని, ఇక్కడి జర్నలిస్టులు సైతం ప్రజలకు మేలు చేసే వార్తా కథనాలు రాస్తూ బాధ్యతాయుతంగా పనిచేయడం సంతోషకరమన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల హక్కులు కాపాడేందుకు, ఐక్యతగా ఉండేందుకు తమ సంఘం ఎన్నో ఏళ్లుగా పని చేస్తోందన్నారు. ప్రభుత్వం అర్హులైన వారికే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టుల వెల్ఫేర్ కమిటీలను పునరుద్ధరించాలని కోరారు. ఈ మహాసభల్లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ, మధు గౌడ్, శ్యామ్, బాలస్వామి, కన్నయ్య, ప్రశాంత్, జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఇతర సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## తాహా శీల్దార్ రాజ గణేష్ ను సన్మానించిన అడిషనల్ కలెక్టర్



**కోయిలకొండ సూర్య న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదివారం కోయిల్ కొండ మండల తాహాసీల్దార్ రాజ గణేష్ ను ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, మండలంలో తాహా శీసిల్దార్ రాజ గణేష్ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ గ్రామాలలో భూ సమస్యలు లేకుండా పరిష్కరించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా భూ సమస్యలు పెండింగ్ లేకుండా చూసుకున్నారని అడిషనల్ కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, గిర్దవరులు రాఘవేంద్రరావు, గౌరీ శంకర్, కంప్యూటర్ ఆపరేటర్ లల్లు శ్రీను సాయి తదితరులు పాల్గొన్నారు.

# కంటి చూపే జీవితానికి వెలుగు

## జిల్లా వైద్యాధికారి చంద్రమోహన్

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** కంటి చూపుతోనే జీవితంలో వెలుగు సాధ్యమని జిల్లా వైద్యాధికారి జయచంద్ర మోహన్ అన్నారు. "సక్షం స్వచ్ఛంద సంస్థ – శంకర కంటి ఆస్పత్రి హైదరాబాద్ , పినిక్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వ ర్యంలో నారాయణ పేట సిటిజెన్స్ క్లబ్ ఆవరణలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సంస్థ జిల్లా గౌరవ అధ్యక్షులు డా. మదన్ మోహన్ రెడ్డి అధ్య క్షత వహించిన కార్యక్రమానికి డీఎంహెచ్వో ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. సాధి కారత సమాజ నిర్మాణానికి స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు అవసరమని అతిథులు డా. ప్రసాద్ శెట్టి, డా. గగన్ పేర్కొ న్నారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాఘవేంద్ర గౌడ్, పట్టణ అధ్య క్షులు జన ఔషది రాజశేఖర్, సయుక్త కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, శంకర అస్పత్రి, ఫినిక్స్ సంస్థ ప్రతినిధులు శివరంగ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో 96 మందికి కంటి పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని ప్రత్యేక బస్సులో హైదరాబాద్ కు తరలించారు. శస్త్ర చికిత్సల అనంతరం మంగళవారం వారిని తిరిగి నారాయణపేట కు తీసుకువస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లో చేరిక



**కోడేరు, సూర్యన్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘు వర్ధన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమిరే బొజ్జన్న బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని బి ఆర్ ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీశైలం, యాపట్ల శేఖర్, ఆర్.కే. రామకృష్ణ, మాజీ వార్డు మెంబర్ బాలస్వామి, న%శీ%డీపల్లి శేఖర్ రెడ్డీ, లక్ష్మీకాంత్, కొమిరే రాజు, యాప చెట్టు లాలు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



**కొల్లాపూర్/ కోడేరు, సూర్య న్యూస్:** కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు బీరం హర్ష వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘు వర్ధన్ రెడ్డి సమక్షంలో నాగులపల్లి కి చెందిన వీరపాగ కిరణ్ ను మరియు కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన వారికి పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి, మండల అధ్యక్షుడు సూర్య రాజ శేఖర్ గౌడ్ నాగులపల్లి మాజీ సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన యాధమ్మ



**కోయిలకొండసూర్య న్యూస్ :** మండల కేంద్రమైన కోయిలకొండ సర్పంచ్ అభ్యర్థిగా యాదమ్మ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలియజేశారు.ప్రజలు నన్ను ఆదరించి ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ రాజకుమార్, నారాయణ గౌడ్ ,ఆంజనేయులు, శ్యాంసుందర్ జి, నాగేష్, లక్కీ లక్ష్మణ్ గౌడ్ ,కురుమన్న, నర్సింలు, శ్రీనివాసులు, రవి, రాజు ,కాజా ,అశోక్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ అభ్యర్థులను గెలిపించండి



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలంలో ప్రజా సమస్యల కోసం నిరంతరం గ్రామాల్లో పనిచేస్తున్నటువంటి సిపిఐ నాయకులను కార్యకర్తలను గెలిపించాలని ఆత్మకూరు మండల కమిటీ సందర్భంగా మండల ప్రజలకు కోరారు. ఆత్మకూరు మండలంలో చాలా గ్రామాల్లో నేటి కూడా వెనుకబడిపోవడానికి గ్రామాల్లో సర్పంచులు వార్డ్ మెంబర్లు లేకపోవడంతో గ్రామంలో అభివృద్ధి కుంటుపడిందని సిపిఐ మండల కార్యదర్శి చింతల లక్ష్మీనారాయణ శెట్టి మాట్లాడారు గ్రామాల్లో ప్రజా సంక్షేమం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నటువంటి సిపిఐ పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా నిరంతరము ప్రజల సమస్యలే అజెండాగా రైతు సమస్యలైన రైతు కూలీల సమస్యలైన హమాలి సంస్థలైన గ్రామాల్లో పారిశుద్ధ సమస్యలకు కూడా పరిష్కారానికి నిరంతరం ప్రజల్లో ఉంటూ పోరాడుతున్నటువంటి పార్టీని గెలిపించాల్సిందిగా కోరారు.

## టిఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ అందజేత



**ఆత్మకూరు /మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నంచర్ల గ్రామంలో ఆదివారం టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగాసర్పంచ్ రజిత బాయి నామినేషన్ దాఖలు చేసింది. గ్రామ ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామకృష్ణ, మాసన్న, గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గుర్తుల కేటాయింపుపై మార్గదర్శకాలు

**- సర్పంచ్ లకు 30, వార్డులకు 20 ఫ్రీ సింబల్స్**

**- నమూనా బ్యాలెట్ కు చివరన నోటాకు (%శ% సింబల్) చోటు**

**- తెలుగు వర్ణమాల ఆధారంగా గుర్తుల కేటాయింపు**

**లింగాల, సూర్య న్యూస్:** మూడు విడుతలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులకు జరిగే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు నిర్దిష్టమైన గుర్తులను ఖరారు చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసి) మార్గదర్శకాలను జారీ చేసింది. పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితం కావడంతో సర్పంచు వార్డు స్థానాలకు పోటీ చేసే వారికి కేటాయించేందుకు ఎన్నికల చిహ్నాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపిక చేసింది. సర్పంచ్ కు, వార్డు సభ్యులకు ఒకేసారి పోలింగ్ జరుగుతున్నందున వేర్వేరుగా గుర్తులను నిర్దేశించారు. సర్పంచ్ కు 30 ఫ్రీ సింబల్స్, వార్డు సభ్యులకు 20 ఫ్రీ సింబల్స్ ఎస్ఇసి కేటాయించింది. సర్పంచ్ అభ్యర్థులకు కేటాయించే 'ఫ్రీ సింబల్స్: ఉంగరం, కత్తెర, క్రికెట్ బ్యాట్, ఫుట్ బాల్, లేడీ పర్స్, టీవీ రిమోట్, టూత్ పే స్టు, స్పానర్, చెత్తడబ్బా, బ్లాక్ బోర్డు, బెండకాయ, కొబ్బరితోట, వజ్రం, బకెట్, డోర్ హ్యాండిల్, టీ జల్లెడ, చేతి కర్ర, మంచం, పలక, టేబుల్, బ్యాటరీ లైట్, బ్రష్,బాయ్స్ మాన్, మనిషి- తెరచాపతో పడవ, బిస్కెట్, వేణువు, చెయిన్, చెప్పులు, గాలి బుడగ, క్రికెట్ స్టంప్స్(వికెట్లు). వార్డు సభ్యులకు కేటాయించే ఫ్రీ సింబల్స్: గౌను, గ్యాస్ పొయ్యి, స్టూల్, గ్యాస్ సిలిండర్, బీరువా, ఈల, కుండ, డిష్ యాంటినా, గరాటా, మూకుడు, ఐస్‌క్రీమ్, గాజు గ్లాసు, పోస్టు డబ్బా, కవర్, హాకీ-బంతి, నెక్ టై, కటింగ్ ప్లేయర్, పెట్టె, విద్యుత్ స్తంభం, టీ కెటిల్తెలుగు వర్ణమాల ఆధారంగా గుర్తులు కేటాయింపు: నామినేషన్ల ఉపసంహరణ అనంతరం తుది జాబితాలో ఉన్న వారి పేర్లను ముందుగా నోటీసు బోర్డులపై ప్రకటిస్తారు. నామినేషన్లలో ఉన్న పేర్ల ఆధారంగా రిటర్నింగ్ అధికారి అభ్యర్థుల పేర్లను తెలుగు వర్ణమాల క్రమం అనుసరించి జాబితా రూపొందిస్తారు. అభ్యర్థి పేరులోని మొదటి అక్షరంనే పరిగణలోకి తీసుకుంటారే కానీ ఇంటిపేరును పరిగణలోకి తీసుకోరు. అయితే ఒకే విధమైన పేర్లుంటే వారి ఇంటిపేరు మొదటి అక్షరం ఆధారంగాను, అవి కూడా ఒకేలా ఉంటే అభ్యర్థుల వృత్తి, నివాసం వివిధ క్రమాల్లో పేర్లక్రమాన్ని నిర్దేశిస్తూ జాబితా తయారు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థి పేర్లతో ఏదైనా గౌరవ పదవులు, విద్య పరమైన డిగ్రీలు, వారసత్వ వృత్తిపరమైన జత చేసుకోవచ్చు కానీ అక్షర క్రమంలో పేర్లు అమర్చే జాబితాలో అలాంటి వాటిని పరిగణలోకి తీసుకోరాదని రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలలో పేర్కొంది. ఎన్నికల చిహ్నాల కేటాయింపు పద్ధతి: సర్పంచ్ స్థానాలాలకు అదేవిధంగా వార్డు లకు వేరు వేరుగా అభ్యర్థుల తెలుగు అక్షరమాల క్రమంలో పేర్లు వరుసగా రాసుకున్న అనంతరం సర్పంచ్ స్థానాల నమూనా బ్యాలెట్, అదేవిధంగా వార్డు స్థానాలకై ఉన్న నమూనా



బ్యాలెట్ వరుస క్రమం ఆధారంగా వారికి వేరు వేరుగా గుర్తులను కేటాయిస్తారు. అంటే సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థుల జాబితాలో మొదటి స్థానంలో ఉన్న వ్యక్తికి ఎన్నికల సంఘము విడుదల చేసిన సర్పంచ్ జాబితలోని మొదటి గుర్తు, రెండవ అభ్యర్థికి రెండో గుర్తు ఇలా వరుసగా చిహ్నాలు కేటాయిస్తారు. ఈ ప్రక్రియ మాదిరిగానే వార్డు అభ్యర్థుల అక్షరమాల జాబితాలోని వరుస క్రమం, వార్డు స్థానాలు గుర్తుల వరుస క్రమం ఆధారంగా చిహ్నాలను కేటాయిస్తారు.ఒక ఓటరు సర్పంచ్, వార్డు సభ్యులకు వేర్వురుగా ఓట్లను వేయాల్సి ఉంటుంది. గులాబి రంగు గల బ్యాలెట్ పేపర్ సర్పంచ్ కు, తెలుపురంగు గల బ్యాలెట్ వార్డు సభ్యులకు ఇవ్వడం జరుగుతుంది. గ్రామంలో ఎన్ని వార్డులుంటే అన్ని పోలింగ్ కేంద్రాలను ఒకేచోట ఏర్పాటు చేస్తారు. ఒక బ్యాలెట్ బాక్స్ లో రెండు బ్యాలెట్ పేపర్లను వేయాలి. ముందుగా బ్యాలెట్ పేపర్లను రంగుల ఆధారంగా వేరుగా చేసి ముందుగా వార్డు సభ్యుల బ్యాలెట్లను, తరువాత సర్పంచ్ బ్యాలెట్ పేపర్లను లెక్కించి ఫలితాలను వెనువెంటనే ప్రకటించాలి. పూర్తి ఫలితాలు ప్రకటించిన అనంతరం సర్పంచ్ తో పాటు గెలిచిన వార్డు సభ్యులతో కోరం ఉంటే వెంటనే సమావేశపై ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. చివరలో నోటాకూ గుర్తు: పంచాయతీ నమూనా బ్యాలెట్ చివరలో కొట్టివేత మార్క్‌తో నోటా గుర్తు. మూడు విడతలలో జరిగే సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలలో ఉపయోగించే బ్యాలెట్ పేపర్లలో అభ్యర్థుల గుర్తుతోపాటు చివరలో నోటా గుర్తు కూడా ఉంటుంది. చివరలో కొట్టివేత (ఇంటు) మార్కుతో కూడిన గుర్తును నోటాగా ఎన్నికల సంఘం పేర్కొంది. సర్పంచ్,వార్డు సభ్యులకు సంబంధించిన ప్రతి బ్యాలెట్ పత్రంలో ఇంటుగుర్తు ఉంటుందని ఇది నోటా గుర్తని మార్గదర్శకాలలో పేర్కొన్నారు. మూడవ విడుతలో లింగాల మండలంలో ఎన్నికలు: మూడవ విడుతలో లింగాల మండలంలో ఎన్నికలు జరుగనుండగా పల్లెల్లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. డిసెంబర్ 3న నామినేషన్ దాఖలు పక్రియ మొదలు కాబోతుంది.దాంతో మొత్తంమీద గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు అధికారులు చురుగ్గా కొన సాగిస్తుండగా, అన్ని రాజకీయ పార్టీల నేతలు కూడా అభ్యర్థుల ఎంపికలో నిమగ్నమై ఉన్నారు. పంచాయతీ ఎన్నికల సంగ్రామం వల్ల పల్లెల్లో సందడి నెలకొనగా గ్రామాలలో రాజకీయ రంగు అలముకున్నది.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం





**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో . అయ్యప్ప స్వామికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు మాణిక్యాల.నాగరాజు గురుస్వామి ధర్మపత్ని. మహేశ్వరి. కూతురు ప్రసన్న లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు. ఈశ్వర్ గురుస్వామి. ప్రదీప్ గౌడ్ గురుస్వామి. బాలవర్ధన్ గురుస్వామి. వీర బొజ్జ గురు స్వామి .వెంకటేశ్వర్ రెడ్డి గురుస్వామి. శాంతన్న స్వామి. మణికంఠలు.కన్నె స్వాములు గురు స్వాములు. తదితరులు. వీరాచారి. సూర్యవంశం పరుశరాముడు పాల్గొన్నారు.

# ఎన్నికల సమరానికి సిద్ధం కావాలి

**- కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపు**



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** రాబోయే ఎన్నికల వ్యూహరచనపై దృష్టి సారించిన బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం, గెలుపు లక్ష్యంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసింది. మక్తల్ పట్టణంలో గల మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో ఆదివారం నాడు, ఊట్కూర్ మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులతో కీలక ఎన్నికల సమీక్షా సమావేశం జరిగింది. ?ఈ సందర్భంగా చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రతి కార్యకర్త పూర్తి శక్తి సామర్థ్యాలతో, సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీకి వెన్నెముక వంటివారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను, మన అభ్యర్థి పట్ల ప్రజల్లో ఉన్న సానుకూలతను వివరించాలి అని పిలుపునిచ్చారు. ?ఎన్నికల విజయం కేవలం నాయకుల బాధ్యత మాత్రమే కాదని, సామూహిక కృషి అని అన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మరియు ముఖ్య నాయకులకు పలు కీలక సూచనలు చేశారు అభ్యర్థులు వెంటనే గ్రామాలకు చేరుకుని, ప్రతిరోజు ఆయా గ్రామాల్లోని ముఖ్య కార్యకర్తలతో రోజువారీ సమావేశాలు నిర్వహించాలి. బూత్ స్థాయి కమిటీలను మరింత బలోపేతం చేయాలి. గెలుపు దిశగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలి. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి, పార్టీ లక్ష్యాలను, భవిష్యత్తు ప్రణాళికను వివరించాలని సూచించారు. చివరగా, రాబోయే ఎన్నికల్లో మక్తల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఘన విజయం సాధించడం ఖాయమని రామ్మోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఊట్కూర్ మండలంలోని పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిలిచిన ధాన్యం తరలింపు - ఆందోళనలో రైతులు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు పీఏసీఎస్,ఐకేపీ సిబ్బంది ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించారు.కానీ రైస్‌మిల్లులకు ఎప్పుడు తరలిస్తారోనని రైతులు ఎదురుచూస్తున్నారు. ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో నిలువ చేయడంవల్ల.దీంతో అకాల వర్షాలకు తడిసి ముద్దవుతున్నదని రైతులు ఆందోళన చెందుతున్నారు.నష్టం జరుగక ముందే సంబంధిత అధికారులు స్పందించి ధాన్యం త్వరగా తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## దేవరకద్ర మండలంలోని 18 గ్రామ సర్పంచులు 22 వార్డు మెంబర్ లు నామినేషన్ దాఖలు.

**- నామినేషన్ల సెంటర్లో ను పరిశీలించిన ఎలక్షన్ అబ్జర్వర్ కాత్యాయని దేవి.**





**దేవరకద్ర సూర్య న్యూస్ :** దేవరకద్ర కౌకుంట్ల మండలంలోని ఎలక్షన్ నామినేషన్ సందర్భంగా నేడు దేవరకద్ర మండలానికి సంబంధించి 18 గ్రామ సర్పంచులుగా నామినేషన్ మరియు 22 గ్రామ వార్డు మెంబర్లుగా నామినేషన్ దాఖలు చేశారని దేవరకద్ర మండల అధికారులు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. మరియు ఎలక్షన్ అబ్జర్వ్ లు కాత్యఇని దేవి ముఖ్యఅతిథిగా హాజరై. గూర కొండ. పెద్దరాజమూర్. ఇలా తదితర గ్రామాలన సెంటర్లను పరిశీలించి పర్యవేక్షణ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేషన్ వేయడానికి వచ్చేటటువంటి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నాగన్న మరియు.తహసిల్దార్ దీపిక. మరియు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోటీకి కాంగ్రెస్ నేతల్లో

**- భారీగా పెరుగుతున్న ఆసక్తి**

**- సీనియర్లకు కొత్తగా పార్టీలో చేరినవారి మధ్య పంచాయితీ**

**- సర్పంచ్ ఎన్నికల పోరుకు ఎవ్వరి ప్రయత్నాలు వారివే**

**- సీనియర్ నేతలను అవకాశం**

**- ఇవ్వాలని కోరుతున్న వైనం**

**- కత్తిమీద సాముగా మారిన అభ్యర్థుల ఎంపిక**

**లింగాల, సూర్య న్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికల తొలిఘట్టం నామినేషన్ల ప్రక్రియ దగ్గర పడుతుందడంతో రాజకీయ పక్షాల నేతలు తమ అభ్యర్థులను రంగంలో దింపడానికి అంతర్గతంగా అంతరంగికులతో సమలోచనలు జరుపుతూ వ్యూహ రచనల్లో నిమగ్నమయ్యారు. సర్పంచ్ బరిలో ఉన్న ఆశావాహులు తమ బలాన్ని నిరూపించుకుని రాజకియ పక్షాలను ప్రసన్నం చేసుకోవడానికి ఒకపక్క ప్రయత్నాలు సాగిస్తుండడం మరో పక్క ముఖ్యమైన రాజకీయ నాయకులు ఆశావాహుల బలాభలాలు, బలహీనతలను అంచనా వేస్తూ అధిష్టానం సూచనమేరా అభ్యర్థుల పంచాయితీల వారిగా ఎంపిక పక్రియ షురూ చేయడంతో పల్లెల్లో ఎన్నికల సందడి నెలకొంది.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో ఆశావాహులు పోటీపడుతుండడం నేతలకు తలనొప్పిగా మారింది. పదేళ్లు ప్రతిపక్షంలో ఉండి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లకు వచ్చిన స్థానిక సంగ్రామంలో నిలవాలనే ఆసక్తి కాంగ్రెస్ నేతల్లో పెరగంతో కాంగ్రెస్ లో పోటీ భారీగా పెరిగింది. లింగాల మండలంలోని గ్రామాల సర్పంచ్ కోసం పోటీ చేసేందుకు మొదటి నుంచి పార్టీలో ఉన్న నేతలతో పాటు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో పార్టీలో చేరిన నేతలు కూడా పోటీకి సిద్ధ పడుతుండడంతో వీరి మధ్య పంచాయతీ నెలకొంది. ఆయా వర్గాల ఆశావాహులు పార్టీ సీనియర్ నేతలను కలుస్తూ తమకు ఇవ్వాలని కోరుతున్నారు. గ్రామాల్లో ఉంటూ పోటీ కోసం ఏర్పాట్లను చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న నేతలు తమకు ఈ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. అధికారం లేని సమయంలో పార్టీ కోసం అన్ని త్యాగాలు చేసిన తమను గుర్తించాలని వారు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో ఇతర పార్టీల నుంచి చేరిన నేతలు తమ సేవలను దృష్టిలో ఉంచుకుని తమకు పరిగణలోకి తీసుకుని పోటీకి అవకాశం ఇవ్వాలంటున్నారు. రెండు వర్గాల మధ్య సాయోధ్య కుదుర్చడానికి నేతలకు మాత్రం కష్టంగానే మారింది. ఆయా గ్రామాల్లో రాజుకుంటున్న పాత కొత్త పంచాయితీతో పార్టీకి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలకు ఉపక్రమిస్తూ బుజ్జగిస్తున్నట్లు వినికిడి.

## ఉర్దూ ఘర్ కం షాది ఖానా నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

**- ఉర్దూ మీడియం పాఠశాల సమస్యలు పరిష్కరించాలి**

**- ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్**

**- రిటైర్డ్ ఉర్దూ మీడియం ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



**పాలమూరు సూర్య న్యూస్:** ఉర్దూఘర్ కం షాదిఖాన నిర్మాణాన్ని వెంటనే పూర్తిచేయాలని ఆల్మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారుక్ హుస్సేన్ అన్నారు. సమైక్య రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉర్దూగర్ కం షాదిఖానాను మంజూరు చేసి నిర్మించిన భవనాన్ని కూల్చివేసి అదే స్థానంలో నూతన భవనాన్ని నిర్మించేందుకు చేపట్టిన పనులను నిలిపివేయడం సమంజసం కాదు అన్నారు. ఉర్దూగర్ నిర్మాణం పనులను పున: ప్రారంభించి సత్వరమే పూర్తి చేయాలన్నారు. తెలంగాణ ఆల్ మేవా ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మహబూబియా హాల్లో ఏర్పాటు చేసిన రిటైర్డ్ ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమము లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహబూబ్నగర్ పట్టణ అభివృద్ధిలో ముస్లింలకు భాగస్వామ్యం కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి పట్టణంలోని ముస్లింల అభివృద్ధికి నిధులు కేటాయించేలా చూడాలని ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డిలకు విజ్ఞప్తి చేశారు.నగరం లోని మీర్ మహబూబ్ అలీ ఖాన్ స్మారక మందిర అభివృద్ధికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ పట్టణంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక,ఉన్నత పాఠశాలలను సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా ఎంపీ, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మహబూబ్నగర్ పట్టణంలో ఉర్దూ మీడియం పాఠశాలలో పనిచేసే ఉద్యోగ విరమణ పొందిన 17 మంది ఉపాధ్యాయులకు పూలమాలలు, శాలువాలు, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పదవి విరమణ చేసిన ఉద్యోగులందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, వీలును బట్టి సామాజిక కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని కోరారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఖాదర్ వలీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సయ్యద్ అబ్దుల్ వహీద్ షా, ఇమాన్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ సలీం, ఆల్ మెవ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ షేక్ ఫరీద్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి హబీబ్ అబ్దుల్ రెహ్మాన్ ,పే న్షనర్ యూనిట్ అధ్యక్షులు సయ్యద్ ఖాజా నిజాముద్దీన్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి జమీర? ఖాద్రి, ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఫరీద్ అహ్మద్,జాఫర్ తాహిర్,సంఘ నాయకులు అబ్దుల్ ఖయ్యూం యూసుఫ్ బిన్ నాసర్, మొహమ్మద్ నిజాం, అబ్దుల్ హబీబ్,రిటైర్డ్ అబ్దుల్ ఫైజుల్లా బెగ్ జీ హెచ్ ఎం అబ్దుల్ మన్నాన్, ఆపు టా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ నసీర్,జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, ముస్లిం ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు పట్టణ సమీపంలో అమరచింత రోడ్డు నందు రెండు బైకులు ఢీకొనక పలువురికి గాయాలైన సంఘటన చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖానాపురం గ్రామానికి బైక్ పై వెళుతున్న వారిని , మరో బైకు వెనుక వైపు నుంచి వచ్చి ఢీకొనగా సింగంపేట గ్రామానికి చెందిన కార్తిక్ నాని ఆకాష్ కు గాయాలైన అదే విధంగా ఖానాపురం గ్రామానికి చెందిన రాములు సుజాతకు గాయాలు కావడం జరిగింది. బాటసారులు గుర్తించి 108 వాహనం నందు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహిస్తున్నారు. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మద్దిమడుగులో ఘనంగా ఉష్ణ వాహన సేవ.



పదర. సూర్య న్యూస్ : పదర మండల పరిధిలోని మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం నుండి గురువారం వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా ఆదివారం నాడు ఘనంగా ఉష్ణ వాహన సేవ నిర్వహించారు. అంతకంటే ముందు ఉదయం నిత్యార్చన .విగ్నేశ్వర పూజ . యాగశాల ప్రవేశం. మృత్య గ్రహణ . అంకురార్పణ. ద్వాజ రోహనం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్మాణ అధికారి రంగాచారి. ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి. సిబ్బంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు



**- సునిత రెడ్డి, ఐపిఎస్., సీఎం పర్యటనకు 274 మంది పోలీసులతో భద్రత కట్టుదిట్టం ముఖ్యమంత్రి శంకుస్థాపన కార్యక్రమాలకు అప్రమత్త భద్రతా నిర్వహణ**

**- ట్రాఫిక్, పార్కింగ్, రోప్, బీడీ టీంలతో పూర్తి స్థాయి సమన్వయం**

**- సిబ్బంది డ్యూటీల్లో క్రమశిక్షణ లోపించినట్లయితే కఠిన చర్యలు**

**ఆత్మకూర్ / మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అధికారిక పర్యటనకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్ తెలిపారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి బందోబస్తుకు వచ్చిన అధికారులకు, సిబ్బందికి ఆత్మకూరు పట్టణంలో సాయి తిరుమల గార్డెన్ పంక్షన్ హాలులో వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి పోలీసు అధికారులు పటిష్టమైన బందోబస్తు గురించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. సీఎం గారు పీజేపీ క్యాంప్ దగ్గర 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మరియు కృష్ణ నదిపై బ్రిడ్జి మరియు ఇండోర్ స్టేడియం వివిధ కార్యాలయాలను డిసెంబర్ నెల 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు శంకుస్థాపనలు మరియు పలుకార్యక్రమాలాకు వస్తున్న సందర్భంగా ఎక్కడ ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగిన, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని ఆయన పోలీసు అధికారులను హెచ్చరించారు. మొత్తం బందోబస్తును 06 సెక్టార్లుగా విభజించడం జరిగిందని వివరించారు. ఎస్పీలు -04 అడిషనల్ ఎస్పీలు-01 డిఎస్పీలు-02 సిఐలు - 06 ఎస్సైలు - 20 ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్ - 40 కానిస్టేబుళ్లు -148, మహిళ కానిస్టేబుల్స్/ మహిళ హొంగార్డు- 54 స్పెషల్ పార్టీస్/రోప్ పార్టీస్/బీడీ టీమ్స్/డాగ్ స్క్వాడ్/ సెక్యూరిటీ వింగ్, మఫ్టీ పార్టీలు పోలీసు సిబ్బంది మొత్తం 274 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ గారు తెలిపారు. రేపు మధ్యాహ్నం 12:00 గంటలకు పోలీసుఅధికారులు, సిబ్బంది నీట్ యూనిఫామ్ లో కేటాయించబడిన డ్యూటీలో హాజరుగా ఉండాలని సూచించారు. వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటున్న నందున అందరితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి, అధికారులకు సూచించారు. . అధికారులందరికీ కమ్యూనికేషన్ సెట్లు ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా విధులు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు. . డ్యూటీలో ఉన్న అధికారులు సిబ్బంది ఎంతో క్రమశిక్షణతో డ్యూటీ చెయ్యాలని వారి డ్యూటీ ఉన్న ప్రదేశం చుట్టుపక్కల గమనిస్తూ అలర్ట్ గా ఉండాలని తెలిపినారు. . ట్రాఫిక్ అండ్ పార్కింగ్ డ్యూటీలో ఉన్న అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి డ్యూటీలు చేయాలని ఎలాంటి ట్రాఫిక్ జామ్ కాకుండా వెంటనే వాహనాలను ఒక క్రమపద్ధతిలో పెట్టించాలని రోడ్ పైన వాహనాలు నిలపకుండా చూడాలని సూచించారు.. సీఎం వెళ్లే మార్గంలో ఎలాంటి వాహనాలు నిలుపకుండా డ్యూటీలో ఉన్న అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి చూసుకోవాలి.. వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయంతో కలిసి విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇలా అటవీ శాఖ అధికారి, అరవింద్, ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, డిసిఆర్బి డిఎస్పీ,బాలాజీ నాయక్, ఆత్మకూరు సీఐ,శివకుమార్,వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్,ఆత్మకూరు ఎస్సై, జయన్న, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన కే. చిన్న అంజనేయులు

**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం మేకల సొంపల్లి గ్రామానికి చెందిన కె.చిన్న ఆంజనేయులు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామా అభివృద్ధి కోసం ప్రభుత్వా నిధులతోనే అభివృద్ధి చేస్తానన్నారు.గ్రామా అభివృద్ధిని కోసం అహర్నిశలు కష్టపడతానని తెలిపారు.



## మొదటిరోజు మందకొడిగా నామినేషన్లు



**ఆత్మకూరు/మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలంలో నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. సందర్భంగా మండలంలో మొదటి రోజు మంద కొడిగా కొనసాగింది. సర్పంచ్ పదవులకు పిన్నెంచెర్ల లో మూడు రేచింతలలో 2 , తుంపల్లి రెండు నామినేషన్లు వేసినట్లు ఎంపీడీవో తెలిపారు. వార్డులకు సంబంధించి పిన్నంచర్ల రెండు బాలకృష్ణాపూర్ లో ఒకటి నామినేషన్లు వేసినట్లు పేర్కొన్నారు. మండలంలో కత్తెపల్లి, తిప్పడంపల్లి, మొట్నంపల్లి, జూరాల, పిన్నంచర్ల గ్రామాలలో నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.

## మక్తల్ - నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల వెంటనే పూర్తి చేయాలి: జల సాధన సమితి డిమాండ్



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా రైతుల సాగు, తాగునీటి కష్టాలు తీర్చేందుకు ఉద్దేశించిన మక్తల్ – నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేసి, జిల్లా రైతులకు సాగునీరు అందించాలని జల సాధన సమితి జిల్లా కో–కన్వీనర్ హెచ్. నర్సింహా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ?ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ డిమాండ్‌ను వినిపించారు. ?ఈ రోజు మక్తల్‌లో జరిగే బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా జిల్లా రైతులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలకాలని హెచ్. నర్సింహా కోరారు. ముఖ్యంగా, ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు ముఖ్యమంత్రి ఒక ఎకరాకు రూ. 20 లక్షల నష్టపరిహారం ఇస్తామని ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ. 20 లక్షలు ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రికి శతకోటి వందనాలు. ఈ ప్రకటన చేయడంలో మంత్రి వాకిటి శ్రీహరి కృషి ప్రశంసనీయం అని నర్సింహా అన్నారు. ?నష్టపరిహారం ప్రకటనతో పాటు, ఈ రూ. 20 లక్షల పరిహారాన్ని వెంటనే రైతుల అకౌంట్లలో జమ చేయాలని, తద్వారా పనులు ప్రారంభించడానికి మార్గం సుగమం అవుతుందని కోరారు. ?యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించి, ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసి, జిల్లా రైతులకు సాగునీరు అందించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా, ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతులకు పాదాభివందనాలు తెలిపారు. ?భూనిర్వాసితులకు ఎకరాకు రూ. 20 లక్షల పరిహారం ఇప్పించడంలో కృషి చేసినందుకు మంత్రి వాకిటి శ్రీహరికి మరియు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డికి జిల్లా రైతుల తరపున జల సాధన సమితి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ?ఈ సమావేశంలో జల సాధన సమితి నాయకులు దొరోల్ల కృష్ణయ్య, వాకిటి కిష్టప్ప, నిమ్మకాయల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐజలో ఘనంగా 'అమరుడు' అందెశ్రీ సంస్మరణ సభ



**ఐజ సూర్య న్యూస్ :** వెనుకబడిన కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, పద్మశ్రీ అందెశ్రీ సంస్మరణ సభ జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారంనాడు ఘనంగా జరిగింది. స్థానిక శ్రీ అంబా భవాని దేవాలయంలో అఖిలపక్ష కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభలో నాయకులు, కళాకారులు అందెశ్రీ చిత్రపటానికి మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన పలువురు వక్తలు అందెశ్రీ సేవలను స్మరించుకున్నారు. ఆయన జీవన విధానాన్ని, ఆయనకు దక్కిన అవార్డులను కొనియాడారు. ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం కవులను, కళాకారులను చాలా గొప్పగా గుర్తించిందని వారు ప్రత్యేకంగా ప్రస్తావించారు. అందెశ్రీ అంతిమ సంస్కారాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్వయంగా ఆయన పాడే మోయడం ఒక చారిత్రక ఘట్టం అని వక్తలు అభివర్ణించారు. ప్రస్తుత యువత అందెశ్రీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని వారు కోరారు. అదే సమయంలో, రాష్ట్రంలోని వెనుకబడిన కవులను, కళాకారులను ప్రభుత్వం మరింతగా గుర్తించి, వారి జీవన విధానాన్ని మెరుగుపరచడానికి సరియైన ప్రోత్సాహం అందించాలని సభాముఖంగా డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ప్రభుత్వం తరఫున తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండలములోని ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, అఖిలపక్ష కమిటీ ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇరుముడి మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే. మేఘా రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** పెద్దమందడి మండలం మనిగిళ్ళ గ్రామ చౌదర్పల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ మాల ధరించి మండల కాలం 41 రోజు దీక్షను పూర్తి చేసిన స్వాముల ఇరుముడి కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు. తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఇరుముడి మహోత్సవ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేసిన మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ దంపతులను ఆయన అభినందించారు. మనిషి ఇలాంటి దీక్షలు తీసుకోవడం ద్వారా ఆధ్యాత్మికంగా గాను ఆరోగ్యంగా గాను బాగుంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆంజనేయ స్వాములు అయ్యప్ప స్వాములతో కలిసి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చౌదరిపల్లి ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి తాను ఎల్లవేళలా సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్యారెడ్డి, మాజీ సర్పంచులు వెంకటస్వామి, శ్రీనివాస్ రెడ్డి నాయకులు సుదర్శన్, టైలర్ రవి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

## పెబ్బేరులో గీతా జయంతి ఉత్సవాలకు ముస్తాబైన వేణుగోపాలస్వామి ఆలయం





**పెబ్బేరు సూర్య న్యూస్ :** గీతా జయంతి ఉత్సవాలకు పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోనీ శ్రీశ్రీ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం ముస్తాబయింది. గీతా జయంతి ఉత్సవాలను శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ భూమి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గీతా జయంతి సందర్భంగా సోమవారం ఆలయాలంలో ఉదయం 6 గంటలకు నుండి వేణుగోపాలస్వామి వారికి అభిషేకాలు మరియు పూజా కార్యక్రమాలు. 7 గంటల గీతా పారాయణం. పట్టణంలోని 8 గంటలకు బ్రహ్మంగారి ఆలయం నుంచి వేణుగోపాలస్వామి ఆలయం వరకు వేణుగోపాలస్వామి, నారాయణస్వామి ప్రతిమలతో భాజా భజంత్రీలతో భజనలు చేస్తు ఊరేగింపు కార్యక్రమం జరుగును. ఉదయం 10 గంటలకు ఆలయంలో హెూమం. 12 గంటలకు ప్రముఖులచే ప్రవచనాలు స్వామివారి దర్శనాలు ఉండును అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం మహిళా బృందాలచే కోలాట కార్యక్రమాలు అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గీతా జయంతి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేణుగోపాలస్వామి కృపకు పాత్రులు కావాలని కమిటి సభ్యులు కోరారు.

## సిఎం, పర్యటన సందర్భంగా హెలిప్యాడ్, శంకుస్థాపన స్థలాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ: సునిత రెడ్డి ఐపీఎస్



**ఆత్మకూర్ / ఆత్మకూరు:** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి డిసెంబర్ నెల 1న వనపర్తి జిల్లా ఆత్మకూరు పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ, సునిత రెడ్డి ఐపీఎస్., పోలీసు అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని జాతర మైదానం ఆవరణంలో హెలిప్యాడ్ మరియు పీజేపీ క్యాంప్ దగ్గర 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మరియు కృష్ణ నదిపై బ్రిడ్జి మరియు ఇండోర్ స్టేడియం వివిధ కార్యాలయాలను డిసెంబర్ నెల 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు మరియు పలుకార్యక్రమాలాకు వస్తున్న దృష్ట్యా ఆత్మకూరు పట్టణంలో హెలీప్యాడ్, పార్కింగ్, బారికేడింగ్, ఏర్పాట్లను ఆదివారం రోజు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపిఎస్. జిల్లా పోలీసు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సిఎం, పర్యటన సజావుగా జరిగేలా శాఖ పరంగా పటిష్ట భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని సూచించారు. విఐపి, ప్రజా ప్రతినిధులకు వేరు వేరుగా పార్కింగ్ కు అనువైన స్థలాన్ని గుర్తించాలని తెలిపారు. వాహనాల మూవ్మెంట్ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అవసరమైన చోట బ్యారికేడ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమం సజావుగా జరిగేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు పోలీసుశాఖకు సహకరించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఇలా అటవీ శాఖ అధికారి, అరవింద్, ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, డిసిఆర్బి డిఎస్పీ, బాలాజీ నాయక్, ఆత్మకూరు సీఐ, శివకుమార్, వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, ఆత్మకూరు ఎస్సై, జయన్న, పోలీసు సిబ్బంది, తదితరులు ఉన్నారు.



విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757